COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**
**తేది : 18 నవంబర్, 2021.**

**ప్రచురణార్ధం/ ప్రసారార్ధం :**

# విద్యార్థుల అరెస్టులకు ఖండన

ఎయిడెడ్ విద్యా సంస్థల విలీనాన్ని నిరసిస్తూ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇచ్చేందుకు వెళుతున్న విద్యార్థి సంఘాల నాయకులను, విద్యార్థులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటి ఖండిస్తున్నది.

ఈ అంశంపై అసెంబ్లీలో చర్చ పెట్టాలని, ప్రభుత్వం ఇచ్చిన జివో నం.42, 50లను రద్దు చేసి ఎయిడెడ్ విద్యా సంస్థలను యధావిధిగా కొనసాగించేలా నిర్ణయం చేయాలని డిమాండ్ చేస్తూ ఐదు విద్యార్థి సంఘాల (SFI, AISF, PDSU, AIDSO, PDSU) ఆధ్వర్యంలో శాంతియుతంగా ర్యాలీ చేస్తున్నారు. తమ సమస్యలపై వినతిపత్రం ఇచ్చేందుకు వెళుతున్న విద్యార్థులను అడ్డుకుని 33 మందిని అరెస్టు చేసి వివిధ స్టేషన్లకు తరలించారు. విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి వ్యతిరేకత వ్యక్తం అవుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా ఇటువంటి నిర్ణయం చేయడం సరికాదు. ప్రభుత్వ నిర్ణయం వల్ల విద్యాసంస్థలు అర్ధంతరంగా మూసివేయడంతో విద్యార్థులు అయోమయ పరిస్థితుల్లో ఉన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు తమ అరకొర ఆదాయాలతో ప్రైవేటు విద్యాసంస్థల్లో చేర్పించాలంటే అవస్థలు పడుతున్నారు. వీటన్నింటినీ పరిశీలించి ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కుతీసుకోవాలని, ఎయిడెడ్ విద్యాసంస్థలను యధావిధిగా కొనసాగించాలని సిపిఐ(ఎం) రాష్ట్రకమిటి డిమాండ్ చేస్తున్నది. అరెస్టు చేసిన విద్యార్థి సంఘాల నాయకులను, విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని, వారి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నది.

**(వెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి